ఆం.ప్ర. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
A.P.UNITED TEACHERS' FEDERATION
Ph No: 27677242 Fax No: 27650366 email: aputf2000@yahoo.com

**ప్రచురణార్థం** తేది: 23.09.2011

# యుటియఫ్‌పై దాడులను ఖండించండి

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) రాష్ట్ర కార్యదర్శులు సిహెచ్. రవి, టి. లక్ష్మారెడ్డిపైన ఈ రోజు (ది.23.09.2011 గురువారం) ఆదిలాబాద్‌లోని యుటియఫ్ కార్యాలయంలో సమావేశంలో ఉండగా పిఆర్‌టియు, ఎస్‌టియు, టిఆర్‌టియు సంఘాల వారు లోపలికి చొరబడి చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము.

సకల జనుల సమ్మెలో పాల్గొనటం, పాల్గొనకపోవటం ఉపాధ్యాయుల వ్యక్తిగత యిష్టాయిష్టానికి సంబంధించిన విషయం. తెలంగాణ సమస్యపైన యుటియఫ్ వైఖరి అందరికీ తెలిసిందే, క్రొత్తదేమీ కాదు. ప్రజాస్వామ్యంలో వివిధ సంఘాలు భిన్నభిప్రాయాలు కల్గి వుండటం సహజం. కానీ కొన్ని సంఘాలు తమ వైఖరిని యుటియఫ్‌పైన బలవంతంగా రుద్దేందుకు ప్రయత్నించటం, ఆ పేరుతో యుటియఫ్ నాయకులు, కార్యకర్తలు, కార్యాలయాలపై దాడులు, దౌర్జన్యాలు చేయటం ప్రజాస్వామ్య విరుద్ధం.

సమస్యను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకులు నాటకీయంగా తప్పించుకొంటూ చివరికి ఉద్యోగులు, ఉపాధ్యాయులను బలిపశువులుగా చేసే పరిస్థితి దాపురిస్తుంది. పరిస్థితి మరింత విషమించకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాము.

**(ఎన్. నారాయణ)**
అధ్యక్షులు

**(ఐ. వెంకటేశ్వర రావు)**
ప్రధానకార్యదర్శి